# ★ దివాణం చేరివేట ★

అడవి పందిని పొడుచుకొచ్చేరు. యింకా సూర్యుడుదయించలేదు. చావిడిముందు నీలాటి రేవుకి వెళ్ళే పడతులంతా చుట్టూ వలయంకట్టి నిలుచున్నారు. పాలికాపులంతా పొలాలకు పోతూ పోతూ ఆ ముచ్చట కాస్త తొంగిచూసి మరీ వెళుతున్నారు. ఎదురుగావున్న కొగుచెట్టు పచ్చగా ఆకు తొడిగి ముచ్చటగావుంది. పక్కనే చెట్టునానుకొని వున్న కోనేటిలో తామర పువ్వులూ, ఆకులూ సూర్యునికోసం విప్పుకుంటూవున్నాయి. బంగార్రాజుగారి పెద్దకొడుకు కొగుచెట్టుమీద కోతిలాగ మెలికలు తిరిగిపోతూ పందుప్పుడకలు విరుస్తున్నాడు. కడవలు పట్టుకుని నోట్లో పందోము పుడకలు నములుకుంటూ రెండు చేతులూ వూపుతూ నెత్తిమీద కడవలు కింద పడకుండా కాసుకుంటూ ఒకర్నొకరు తోసుకుని అంతవరకూ సాగుతున్న లోకాభిరామాయణం చాలించి వచ్చిపడి వున్న పందిని వింతగా తిలకిస్తున్నారు. చావిడి అరుగులమీద చినరాజులంతా చతికిలబడి కూర్చున్నారు. రాట్లకూ స్తంభాలకూ వేటకుక్కల్ని కట్టేరు. గోడలకు చేరబెట్టిన యీటెలు తళతళా మెరిసిపోతున్నాయి. వాళ్ళ ప్రతాపాలూ కబుర్లూ వీరోచిత గాథల్లో జయలక్ష్మిని చేపట్టి వచ్చిన సైనికుల సంభాషణల్ని స్ఫురింపచేస్తున్నాయి.

"ఓలమ్మో! ఎంత బలిసిందే; దాని జిమ్మడా; గరువుమీద ఏరువనగ చేనంతా దాసెదాన్నెట్టుకుంద" అంది బంగారి నోటిలో పందోము పుడకతీసి తుబుక్కున వుమ్మేతూ.

"పెదరాజుగోరు అడివి కెల్లినప్పు డింతకి నాలుగింత బుంటాద కోరలుకూడా వొచ్చినయ్యి. నువ్వెరగవుగానె, నానారినో యెల్లో పని సేసేదాన్నె, అప్పుడా పెద రాజులంతా ఏటకెల్లి పందుల్ని తెచ్చోరు. వొందెప్పుడు దివానానికి వొచ్చినా అయ్యగోరు తో.ల్ఫులుసూకూడా యిట్టేవోరు, ఎంత కమ్మగుండేదనుకున్నావు; మల్లీ జనమలో అనాటిది రుసి సూత్తేనే దనుకో" అంది ముసలిముంగి నోరు చప్పరిస్తూ పడిపోయిన దివాణం గోడలవైపు చూస్తూ.

"ఓ చప్పుడు దాకెందుకే, నాను మాయత్తోరూళ్లో రాజుగోరి చేరినోకి పాటు కెల్లినాను. ఆయాల ఉడుపులోల్లందరికీని ఏటపోతుసేయించి మావిడిబద్దలు వంచుకెట్టి పులుసూకూడా ఏసినారు. అది రుసంతే రుసికాదు, గంగవిన్నమ్మా! ఏదన్నా రాజుగోరింటికూడు రుసే నువ్వంతే ఏదో అనుకున్నాంగానె." అంది అట్టాడ చిట్టి.

"నీ బొందదడేంద! గంగమ్మత్త అడివిపంది ఇచయం చెపుతుంతె మద్దిని దానత్తోరూకు" నరసమ్మ విసుక్కుంది.

"అడివిపంది మాంచం ఎప్పుడయినా మానూసినావె" చిట్టిని నిలవేసడిగింది గంగి. "నా కెక్కడిదే? నువ్వే ఆనోగిలీ ఆనోగిలీ దేవురుతావు, మావిడిబద్దలికీ గట్టాను. వంతటుకురాయి అంతే తెత్తావా? ఏవన్నా నాకు ఆక్కడే నోట్లో వాడీసుకొత్తావు. సూదాకా వొత్తాయా?" అంది చిట్టి మూతి విరించి:

## పూసపాటి కృష్ణంరాజు

కాసామంగి వయస్సు మళ్లింది. మనువుకి వెళ్ళక పూర్వం ముందు రాజుగారి దివాణంలో అంట్లుతోమేది. వయస్సులో వుండగానే దివాణం గోడలు జారిపోవడం రాజులు సత్తా సన్నగిల్లడమూను. అప్పటి రాజులు అరుగులు దిగేవారా? కాలు కదిపేవారా! యిప్పుడీ చినరాజులు ఎక్కడ చూసినా వారే. తోటకట్టల్లోనూ, మెట్టు గరువుల్లోనూ అన్ని జాతుల్తోనూ తిరుగుతున్నారు. దివాణంతోపాటు బుద్ధీ మారినట్టేనా? జారిన గోడలమీద తాటికమ్మతో నిలబెట్టిన కొంజాను చావిడని అంటారు గాని ఆనాటి దివాన్ ఖానాకీ దీనికీ పోలికే లేదు.

పదేళ్లకిందట ఊరు కాలిపోయినప్పుడు సకం సకం కాలి మొరడులా వున్నదాన్ని సింహద్వారమని, గోడలన్నీ జారి దిబ్బపడ్డ భాగాన్ని దివాన్ ఖానాఅనీ, చావిడి ముందు భాగాన్ని బొంకులదిబ్బ అనీ, అనుకోవడం లాంఛనప్రాయంగా మిగిలేయి గాని, వాటి స్వరూపమే మారిపోయింది. ఆ తరంలో మిగిలిన వారల్లా ఎనభై ఏళ్ళు దాటిన రాంభద్రరాజుగారు మాత్రం కనుపిస్తున్నారు. దర్గాలూ, కోటలూ ఒక్కలాగున్నాయి. యివన్నీ కాసాగంగికి తెలిసినవే, అయినా అడివిపందిని చూస్తూవుంటే అయ్యగారు దివాణంలో స్వయంగా తనను పిలిపించి దగ్గరుండి పందివాళ్లు పులుసు వడ్డింపిస్తే ఆప్యాయంగా తిన్న రోజులు జ్ఞప్తికొచ్చేయి.

ఈ ముసలిరాజుగారు పూనుకుని తుప్పపట్టిన యీటెలను దులిపించి చినరాజుల నందర్నీ తలోకుక్కనీ మేపమని, సరంజామంతా కూర్చి తరిఫీజు యిస్తున్నారు. వేట మొదలుపెట్టి ఆరుమాసాలయినా పంది పట్టుబడ్డం యిదే ప్రథమం. వేరుశనగకాయల రోజులు పందులు కొండదిగి పల్లపుపొలాలకు వచ్చేయి. చేలు పాడుచేస్తున్నాయి. మాంతి బంగారిగరువు కొంచెం అంచునే వుంది. ఆ గరువులో చేనంతా పందుల పాలబడ్డదట. అందుకే బంగారి గోలపెడుతూ వుంది.


"అకేంది. చూత్తందోలమ్మా! నాకు బయ్యమె. నాను సూడనే నవొమ్మా" అంది, అప్పుడే వచ్చిన ఎంకి, బిందె వయ్యారంగా నడుంమీద తిప్పుతూ.

"ఏటో లొంగలేండె, చింగినాద్దం గాని. చచ్చి వొల్లక తొంగున్న పంది దీనికోసం కన్ను తిప్పిందట." అంది సీతాలు విసురుగా. సీతాలు మాటకి అంతా గొల్లున నవ్వేరు.

ఎంకిని చూస్తే తక్కిన ఆడవాళ్ళ కంతరికీ ఏదో అసాలనే వుంటుంది. మంచి యీడులో వుంది. బొద్దంచు కోక కట్టుకుని కొనీ అంత బొట్టు పెట్టుకుని పెద్దసవరంతో తాటికాయంత కొప్పు ముడివేసి ముక్కుని


మీ నిత్యావసరములకు కావలసిన ఆముదము, తేనె, పండ్లపొడి, పినాయలు, యూకలిప్టస్ ఆయిలు సప్లయిలకు:

**శ్రీ వత్స, మద్రాసు-30.**

వత్తు కదుల్తూవుంటే గడ్డిబుంగ చేత్తో వూపు కుంటూ, వీధిలో నడిచి వెళుతూవుంటే, చినరాజు లంతా వాళ్ల హృదయాలమీద హంసలు నాట్యం చేస్తున్నట్టు మురిసిపడ తారు. గడ్డిబుంగపట్టుకుని ఎంకి ఏగరువుమీదకు గడ్డిపరకలకు వెళితే ఆ గరువంతా కళకళ లాడుతూ వుండవలసిందే. ఒక అందకత్తె తక్కిన ఆడవాళ్ళ హృదయాల్లో ఈర్ష్య కలకత్తిస్తుంది.

"నా వూసెత్తొద్దంటే సిగ్గేటి." అంటూ బిందె నడుంమీద కుదురుగా వుంచుకుని గబ గబా అంగలు వేసుకుంటూ నీలాటి రేవుకి వెళిపోయింది ఎంకి.

రాంభద్ర రాజుగార్ని అంతా పెదరాజు గారని పిలుస్తారు. దివాణం పడిపోయినా కోలా చెయ్యా వొంగినా మీసాలు దువ్వడం, చేపాటి కర్ర వూపడం రాజు గార్ని వదల్లేదు. చేరిలోనుండి నక్క పిల్లి చేపాటి కర్ర వూపుకుంటూ వస్తున్నారు. వెంకడు ఆయన వెనకనే పిల్లిలా అడుగులు వేసుకుంటూ నడుస్తున్నాడు. యీ కబురా కబురు చెప్పి పెదరాజుగార్ని స్వయంగా దగ్గరుండి తీసుకొస్తున్నాడు. ఆయన కుర్ర తనంలో వేటలో ఆరితేరిన చెయ్యి. లేడిని మెప్పించి పరుగెత్తేవారట. యీ వేట అంతా ఆయన పట్టుదల, ప్రజ్ఞాను, ఆయన చినరాజు లందరికీ భీష్ముడు. అలగా జనం అంతా రాజుగారిని చూసి దూరంగా తప్పు కున్నారు, వేటకుక్కలన్నీ తోక లాడిం చేయి. చినరాజులంతా లేచి నిలుచుని పెద రాజుగారిమీద గౌరవం వెల్లడించేరు.

"ఏ పొలంలో దూపు డయింది జగ న్నాథం?" అడిగారు రాజుగారు. జగ న్నాథం చినరాజులందరికీ వేటలో సైన్యాధి పతి. ఆయనదగ్గర రెండు కూనలున్నాయి. అందులో ఒకటి గాలి-కూన. ఆ కూన కోసం ఎన్నో వ్యయప్రయాసలకులోనై తీసుకొచ్చేరట. పందిజాడ ఏవైపునుండి వస్తున్నదీ పసిగట్టి తక్కిన కుక్కల్ని వేట గాళ్ళని ఆ వైపుకి నడిపిస్తుంది. అందుకు ఆ కుక్క అంటే అందరికీ అభిమానం.

"ఎర్రవాని గరువుమీద కూనల్ని విడిచి పెట్టాం బావాజీ" జగన్నాథం పెదరాజుగా రికి మనవిచేసేరు.

"బొత్తిగా వరిగలా అవుపిస్తుంది బాబూ!" రాజుగారు చేపాటికర్ర బుజాలమీద వేసు కుంటూ అడిగేరు.

"తొగలోవుండి గిడసదేరిపోయింది. తొగ నిరుటి తొగయికూడా వుంటది తాతయ్యా" సమాధానం చెప్పేడు, తాతమ్మ.

"వళ్ళిన గంటకే కూన గాల్లా గింది అందరం కూనల్ని విడిచిపెట్టాం. గరువుదాటి బంద అరగడిలోకి దిగుతుంది కుక్క లడ్డాయి. శంకరం యీ పెచేసాడు" జగ న్నాథంగారు మనవిచేసేరు.

"యిదేదో అంత బాగా అనడం లేదు జగన్నాథం" సంకోచించేరు పెదరాజు గారు.

"ఒంటిపంది క్షణంలో తప్పుకుంది, లేక పోతే యీపాటికి తమరు బండి తోలించుకు అడివికి రావలసిందే" అన్నాడు సుదర్శనం.

"వీడి కోతలకేం లెద్దురు తాతయ్యా; గడ్డలో చతికిలబడి కూర్చున్నాడు. ఏమి టోయ్! యిక్కడున్నావని అడుగుతే 'ఒంటిపంది వస్తుందని యిటొచ్చాను ఆ బలుసుదుబ్బు చాటుని మాదేసుక్కూర్చుంది మాట్లాడకు పుటాయించి పోద్ది' అంటాడు. తీరా చూస్తే అక్కడ పందిలేదు వాడి బొండాలేదు" అన్నాడు తాతమ్మ.

"అవునమ్మా, పంది మిమ్మల్ని పొడవమని అక్కడ కూర్చుంటుందా? క్షణంలో ములుగు ములుగుపోద్ది." పంది ముందయితే అడ్డడం ఘాలాత్ముని తరం కాదు" అన్నారు అనుభ వజ్ఞులు రాజుగారు.

"మీరు నా మాట నమ్మరు ఏంచేద్దునూ" అన్నాడు సుదర్శనం.

"నీకింకా అనుభవం చాలదమ్మా, కుర్ర కుంకవి" అంటూ పెదరాజుగారు మీసాలు దువ్వుకుని చావిడి అరుగుమీద కూర్చు న్నారు.

"కాళ్ళు కురసగా వున్నాయోయ్" అన్నారు రాజుగారే మళ్ళీ ముభావంగా.

"అయినా విపరీతమైన బలువు వుంది తాతయ్యా! నలుగురం పాతచేరీ వరకూ మొయ్యలేక భుజాలు పులిసిపోయినాయి" అన్నాడు శంకరం.

"ఏదో అయింది. మంగలి తవిటెయ్యకీ పీరుసాయిబుకీ వర్తమానం పంపేరా"? అంటూ లోగిల్లోకి దయచేసేరు, పెదరాజు గారు.

"ఇంక ఆలస్యం ఎందుకూ, పట్టండి నలుగురూ, చావిట్లో వేద్దాం" అన్నారు జగన్నాథంగారు.

"శంకరం! తాటికమ్మలు కోసుకురావద్ద టోయ్" అడిగేడు తాతమ్మ.

"సుదర్శనం వాళ్ళ పాలికాపుని పంపిం చాడు" అన్నాడు శంకరం.

"నేనూ వెళ్ళనా ముంగాల కమ్మలికి?" అడిగేడు బంగార్రాజుగారి అబ్బాయి నిక్కరు మీదకు లాక్కుంటూను.

"వొద్దు. అరుగుమీద చాపలుతీసి వరం డాలో వెయ్యమ్మా" అన్నారు జనన్నాథం గారు. బంగార్రాజుగారి కుమారుడు తారా జువ్వలా పరుగెత్తేడు.

మంగలి తవిటెయ్యా, పీరుసాయిబూ చూరకత్తులు జిగజిగా మెరిసేలా పదును పెట్టుకుని వచ్చేరు.

సుదర్శనం, తాతమ్మా, బంగారం మంగలి తవిటెయ్యా పందిని తెచ్చి అమాంతం చావిడి వెనకభాగం వసారాలో చాపలమీద దించేరు.





చర్మపుబాధలకన్నిటికి

"సైబాల్"

చర్మవ్యాధు లన్నిటిని శీఘ్రంగా నివారణచేసి, విష క్రిమి నాశనియై త్వరితంగా కుదుర్చుటలో "సైబాల్" ప్రసిద్ధికెక్కింది. కురుపులు, గజ్జి, ఎక్జిమా, స్కాబిస్, మొటిమలు, తామర, కాళ్లపగుళ్లు, వ్రణములు, మొదలైన వాటిని కుదుర్చడంలో అద్భుతంగా పనిచేస్తుంది.


బిడ్డల ఆరోగ్యమునకు ప్రసిద్ధిచెందినది.

"రమణీస్ బేబి గ్రైప్"

తయారీదార్లు

దిసౌత్ ఇండియన్

మాన్యుఫాక్చరింగ్ కంపెని, మధుర.




డిస్ట్రిబ్యూటర్లు:

సీతారామ జనరల్ స్టోర్సు ఏజెన్సీస్

విజయవాడ, సికింద్రాబాద్.

బరంపురం (గంజాం), బొంబాయి.



బుట్టల అల్లికం —ఫొటో: జి. రామానుజరావు, అమలాపురం.

పొద్దుగుంకుటలో పందిని సాయిబూ, తవిటియ్యా, సుదర్శనం, జగన్నాథం కలిసి ముక్కలు ముక్కలుగా తరిగేరు. మాంసపు దుకాణంలో కసాయివాడు దుక్క మీద కైమా కొట్టినట్టు చకచకా దుమ్ములు నన్నిటిని తోతిమ్మ విసిమర్చేసేరు.

"డాక్టరు గారికి ఒక వాటా పంపించండోయ్" అనుకుంటూ పెదరాజుగారు స్నానం చేసి యిస్త్రీ చేసిన కట్టుకుని చావిట్లోకి దయచేసేరు.

సాయిబు పాపమీద మాంసము చిన్న చిన్న వాటాలు వేసేరు. తవిటియ్య క్షణంలో అన్ని వాటాలూ తాటాకుల్లో అందంగా మూటలు కట్టేరు. ఊళ్ళో రాజులంతా తలా వాటా పట్టుకుపోయేరు. డిస్పెన్సరీ ఆసుపత్రికి కొత్తగా వచ్చిన డాక్టరు గారికి కూడా ఒక వాటా పంపించేరు. ఒకగంటకి పూర్వం పెద్ద కమేలావలె వున్న దానిడి మళ్లా యథాస్థాయికి వచ్చింది.

రాజులంతా వేటపంది మాంసము పుష్టిగా భోజనం చేసి రోజంతా విశ్రాంతి తీసుకున్నారు. ఎంపంత సేపూ స్కూలు కుర్రవాళ్లు చావిట్లో నిర్భయంగా ఆడుకున్నారు. మధ్యాహ్నం నాలుగు దాటింది. ఒక్కొక్కరే వచ్చి చావిట్లో ఆసీనులవుతున్నారు. పెదరాజుగారు కూడా వచ్చేరు.

రాత్రి వేట విషయాలు, పూర్వం పెదరాజుగారి అనుభవాలూ, అన్నీ కలగాబులగంగా సంభాషణలలో దొర్లిపోతున్నాయి. పెదరాజుగారి పాలికాపు వెంకడు వచ్చేడు, వాడితో మరో ఇద్దరు నూతనవ్యక్తులు కూడా వున్నారు. అందులో ఒకడు పెదరాజుగారికి నమస్కరించేడు. ఆయన ప్రతినమస్కారం చేస్తూ,

"ఎవరు వెంకో వాళ్లు?" అని ప్రశ్నించేరు.

"కొండకావ గొల్లపాలెం బావూ" వెంకడు చెప్పేడు.

"నాను బావూ చంద్రాయిని. ఏలినవోరు మరిసిపోనారుగానె, నాను తంవరేట కొచ్చినాప్పుడు తాటికాయా, మట్టాకొట్టి మకొంతో కొట్టుకొచ్చి వోడ్ని" అన్నాడు.

"నువ్వు చెంద్రిగాడివటరా! మీ బాబు అప్పిగాడు కులాసాగా వున్నాడా?" అన్నారు రాజుగారు చంద్రాయిని పోల్చుకొని.

"నేను బావూ, మా నేను శినకొయ్యల రోజుల్లో కాలం సేసినాడు" అన్నాడు విచారంగా.

"అవు సెప్పటివాడు, నాకంటే పెద్దవాడు, నే నేదో యింకా వున్నాను కాని కొంచెం నడుస్తే ఆయాసం అదీ వొస్తుంది" అన్నారు పెదరాజుగారు.

"ఏలినవోరు కరుణించాల బావూ" అన్నాడు జంకుతూ ఏతి చెంద్రాయ.

"ఏం! ఏం కావాలి?" అని చూసేరు రాజుగారు.

"పారపాటు జరిగిపోనాది. దివానం రేతిరి సింహాసనం వొచ్చి నా కొంపదీసినారు" అన్నాడు చంద్రాయ.

"మేం నిన్నేం చేశాంరా?" అడిగేరు జగన్నాథంగారు.

"మా తమ్ముడు చరదా పడితేని నిరుడీ

# ★ దివాణం సేరీపేట ★

లోజుల్లో పందెగోల్లకాడ జిగిని పందికూన నుచ్చుకున్నాను. రేత్తిరి గూటికి రానేదు. ఏవయిందా అని ఆయాలదాకా గరువులన్నీ ఎతికినాం. అదేవో త్తదికదాఅని కునుకొచ్చి తొంగుండిపోనాం దివానం. ఎలినవోరు సిన్రాజులంతా బేపిల్ని ఎంటేసుకొచ్చి గరువుకాడ సిక్కడ్డకూన్ని పొడుసుకొచ్చి నారంట. మూనాలకిందట చాకలోల్లొచ్చి డబ్బైరూపాయలిత్తావంటే యిచ్చేందుకాడు మావోడు. నాను యిచ్చిరయ్యే అంటే యిన్నాడుకాదు. మాపీ పొద్దు గరువుల మీన తిరుగుతుంటేసె సతివాడోల్లు సెప్పినారు. దివానం రేతిరి బేపిల్ని ఏసుకొచ్చి తెల్లారిగట్ట వందింతెచ్చి మా కళ్లంకాడ దించినారు. మాం నూసినాం 'ఏటి బావూ జిగిని పంది నొట్టికెల్తన్నారంతే' రాజులకి కోపంనొచ్చి తంతారేవో అని వల్లకున్నాం. 'నీదయితే అప్పుడే అడుగుదుం' అన్నారు, బావు. తెలిసొచ్చినాను ఏలినవోరు కటాచ్చించాల" అన్నాడు గుడ్లలో నీరు నింపుకుని.

"మేము అడవిపందిని పొడుచుకొస్తే మీ పంది అని వేషాలు వేసుకొస్తారా?" అంటూ శంకరం లేచేడు.

"నేదు మారాజా బూజేవి సొచ్చిగా, నా తమ్ముడుమీన సెయ్యేసి సెపుతున్నాను. సతివాడోల్లు సూసినారు దివానం" అన్నాడు.

"అన్నీ దొంగవేషాలు తన్ను గాడిదని అన్నారు" జగన్నాధంగారు.

తాతమ్మ నాటకంలో యాక్టరులా లేచేడు, చంద్రాయ దవస టపాకాయలా పేలింది.

"బాబోయ్ రాజులు సంపేసినారు" అంటూ అక్కడే చతికిలబడ్డాడు చంద్రాయ.

నీలాటి రేవుకి వచ్చేజనం నిలుచున్నారు. పశువులన్నీ దొడ్లకు తిరిగొస్తున్నాయి.

రాజుగారు మెల్లగా అరుగు దిగొచ్చేరు చంద్రాయిని చెయ్యపట్టుకు లేవనెత్తి లోపిట్లోకి తీసికెళ్లి ఏభైరూపాయిలు చేతికిచ్చి పొమ్మన్నారు. చంద్రాయితోనే మళ్ళీ చావిట్లోకి తిరిగొచ్చేరు. చినరాజులంతా కిక్కురుమనలేదు. బిక్కమొహాలు వేసి కూర్చున్నారు.

"నాకు అనుమానం వేసింది, ఊరపందేమో అని. లేకపోతే అడవిపంది సాపూ దస్కం దీనికి లేకపోవడం ఏమిటా? అంటే పూరుకున్నారా? గిడసదేరిపోయింది, తొగలో వుండిపోయింది, గోరిగపంది బరువుగావుంది, దిబ్బవోల్లకాడు అన్నారు. ఛీ! వెధవలు, వేటా లేదు పాటా లేదు రాచపుట్టుక పుట్టి ఊరపందిని తిన్నారు పొండి వెధవ నాగమ్మలు" అనుకుంటూ రాజుగారు లోపటివైపు వెళిపోయారు.

"నాకూ అనుమానం వేసిందోయ్ చెప్పకేం గాని" అన్నారు జగన్నాధంగారు కాళ్ళు చాపుకుని కూర్చుంటూను.

మరో పది నిమిషాల్లో చావిడంతా ఒకరితో ఒకరు చెప్పకుండా కాళీచేసేరు.

ఎంకి బుంగనిండా గడ్డి తవ్వుకుని నెత్తినుంచుకుని వొయ్యారంగా వస్తూంది. చిట్టి, మంగి, నరిసీ కడవలు పట్టుకుని నీలాటిరేవు కొస్తున్నారు.


"గంగత్తా గంగత్తా నూసినావె రేతిరి సిన్రాజులు ఏటకెల్లి తెచ్చింది అడివిపంది కాదటే, ఏత చెంద్రాయ మేపుకుంతన్న జిగిని పందట! రాజుగోరి ఎంకడు సెప్పినాడు, గడ్డికెల్లొత్తుంటేనె" అంది, ఎంకి చిత్రంగా ముక్కులో నత్తు ఎగరవేసుకుంటూను

"ఓలమ్మ! ఓలమ్మా! ఏం గాచారమే" అని గంగమ్మ ముక్కుమీద వేలుపెట్టుకుంది.

"సిన్రాజులసేరా ఏట జిగిని పందిని కాపోతే అడివిపంది మీనటే" అంది నరిశి నవ్వుతూనూ. ఎంకికి అంతా అర్థమయినట్టు బుర్ర తిప్పుకుంటూ గ్రామంలోకి వెళిపోయింది.

★


రెండూ వాటర్‌ప్రూఫ్ వాచీలు—
మరియు అవి రోలెక్స్ తయారే



మగవారికి బాగుండేది ట్యూడర్. దాని వాటర్‌ప్రూఫ్ కేసు లోనున్న అతి ఖచ్చితముగ నడచే 17 జూయలుల యంత్రమును దుమ్ము, మలినము మరియు నీటినుండి సురక్షితముగా నుంచును. బయట పని గల ఆడవారికి ట్యూడర్ ఆయిస్టర్ మేము సిఫార్సు చేస్తాము. ఇది సంవత్సరములతరబడి పనిచేయును.

మా వద్దనున్న అన్ని రకముల ట్యూడర్ వాచీలు వచ్చి చూడండి. రాలేకపోతే మీకు ఉచితముగ క్యాటలాగు పంపుటకు సంతోషిస్తాము.

ట్యూడర్
వాచీలు
జెనీవా, స్విట్జర్లెండ్‌లో
తయారైనవి

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్.
మౌంట్ రోడ్, మద్రాసు

R. 735